# పరిసరాల పరిరక్షిద్దాం -
# ప్రజారోగ్యాన్ని కాపాడుకొందాం

తేది : 09-11-2010 నుండి 23-11-2010 వరకు

"ప్రజారోగ్యము ప్రజలభద్రత" కు సంబంధించిన

కొన్ని చట్టబద్ధమైన నోటీసుల నమూనాల

## యూజర్ గైడ్


రూపకల్పన :-

డా॥ పి.వి. శేషారెడ్డి, యం.ఎ., పి.హెచ్.డి.,

జిల్లా పంచాయతీ అధికారి (పూ.అ.భా.),

చిత్తూరు.



జిల్లా పంచాయతీ విభాగము,

చిత్తూరు.

## "గ్రామ పంచాయతీ పరిపాలన - పారిశుధ్యము ఆవశ్యకత"

గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామముల యందు పరిసరాలు అపరిశుభ్రము కాకుండా గ్రామ పంచాయతీ పటిష్టమైన చర్యలు గైకొని నీటి కాలుష్యము మరియు దోమల వ్యాప్తిని నిరోధించి ప్రజలు అంటురోగాల భారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు గైకొని ప్రజల ప్రాణములను కాపాడే ప్రధాన బాధ్యత గ్రామ పంచాయతీలపై యున్నది. ప్రజారోగ్యాన్ని కాపాడుటలో స్థానిక ప్రభుత్వమైన గ్రామ పంచాయతీకి గల ప్రాథమిక విధులలో గ్రామముల యందు పారిశుధ్య చర్యలు చేపట్టుట ప్రధానమైన విధి. గ్రామ పంచాయతీచే పారిశుధ్య పనులు చేపట్టుటయే కాకుండా గ్రామ ప్రజలకు వ్యక్తిగత పారిశుధ్యమును గురించి అవగాహన కల్పించుటలో గ్రామ పంచాయతీ ఒక ప్రధాన భూమికను పోషించవలసిన ఆవశ్యకత ప్రస్తుత తరుణంలో ఏర్పడినది. కాబట్టి గ్రామీణ ప్రజలకు గ్రామ పంచాయతీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించి గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ప్రదేశములు పరిశుభ్రముగా వుంచుటలో ఎనలేని శ్రద్ధ కనబరచిన యెడల ప్రజలు అంటు రోగాల భారిన పడకుండా ఉంటారు. దోమల వ్యాప్తిని, నీటి కాలుష్యమును అరికట్టుటలో గ్రామ పంచాయతీ ప్రత్యేకమైన చర్యలు గైకొనాలి.

**1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము - పారిశుధ్యము కొరకు ఇచ్చిన చట్టబద్ధమైన అధికారాలు:-**

1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము నందు అధ్యాయము 4 నందు ప్రజాభద్రత, సౌకర్యము మరియు ఆరోగ్యమునకు సంబంధించి సెక్షన్ 80 నుండి సెక్షన్ 125 వరకు (మొత్తము 46 సెక్షన్లు) గ్రామ పంచాయతీలకు పారిశధ్యము మరియు ప్రజాభద్రతకు చట్టబద్ధమైన అధికారాలు ఇవ్వబడ్డాయి. పై సెక్షన్లకు సంబంధించిన అంశములు గ్రామ పంచాయతీ పరిధిలో ఎవ్వరైనా ఉల్లంఘించిన యెడల 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము నందలి సెక్షను 271 నందలి షెడ్యూలు - III నందు ఎంత మేరకు జరిమానాలు విధించబడుతాయో తెలియపరచబడినాయి మరియు ఉద్దేశ్వపూరకంగా చేసిన తప్పునే కొనసాగించిన యెడల కొనసాగించబడుచున్న యెడల కూడా ఏ విధంగా జరిమానాలు విధించవచ్చునో తెలియజేయుట జరిగినది. గ్రామ పంచాయతీ పరిధిలోని పరిసరాలను అశుభ్రపరచిన వారిపైన ప్రజారోగ్యామును ప్రజల భద్రతకు ముప్పుకల్గించుచున్న వారిపైన సంబంధిత సెక్షన్ల మేరకు నోటీసులు జారీచేసి చట్టబద్ధముగా గ్రామ పంచాయతీ జరిమానాలు విధించవచ్చు లేదా కోర్టులో చార్జిషీటు దాఖలు చేసి శిక్షించవచ్చు. ఈ అధికారాలన్నియు పంచాయతీ పరిపాలనలో ప్రదాన పాత్రపోషిస్తున్న కార్యనిర్వహణా ఆథారిటీగా యున్న పంచాయతీ కార్యదర్శికి చట్టబద్ధముగా సంక్రమించియున్నాయి. గ్రామ పంచాయతీ నందు పారిశుధ్య పనులు చేపట్టుటకు విఘాతము వాటిల్లిన సమయములో తప్పునిసరి పరిస్థితులలో చట్టాన్ని ప్రయోగించవలసిన అవసరం వున్నది. చట్టబద్ధముగా వున్న ఈ అధికారాలను పంచాయతీ కార్యదర్శి ఉపయోగించి గ్రామ పంచాయతీ ప్రజల ప్రజాభద్రత ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చు. అందులకు సర్పంచ, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కలసి గ్రామ పంచాయతీ నందు పారిశుధ్యము మెరుగుపరచుటకు ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి.

(ద.త్రి.చూ.)

**గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యము మెరుగుపరచుటకు చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళిక:-**

1. గ్రామ పంచాయతీలోని పారిశుధ్య కమిటీని అవసరమైన ప్రతిసారి సమావేశ పరచడము, పరిసరాలు అశుభ్రముగా యున్న ప్రదేశములు గుర్తించడము, తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించడము, ఒక చక్కని కార్యాచరణ ప్రణాళికను రూపొందించడము.

2. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ఆర్. అండ్ బి., రోడ్లు, పంచాయతీ రాజ్, మండల పరిధిలోని రోడ్లు, గ్రామ పంచాయతీ రోడ్లు మరియు ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహములు, మంచి నీటి సరఫరా స్కీములు చుట్టు ప్రక్కల ప్రస్తుతము ఉన్న పేడ దిబ్బలు, చెత్తా చెదారములను ఊరికి 5 కి.మి. దూరంగా ట్రాక్టరు ద్వారా తరలించడము.

3. గ్రామ పంచాయతీ తీర్మానము ద్వారా రెవెన్యూ అథారిటీ నుండి కంపోస్టు యార్డును పొందుటకు ప్రతిపాదనలు సిద్దము చేసుకొనుట.

4. మంచి నీటి కుళాయిల ప్లాట్ ఫారంలు, చేతి పంపుల ప్లాట్ ఫారంలను శుభ్రము చేయించుట, ట్యాపు లీకేజిలను అరికట్టుట, పైపులైన్ల లీకేజిలు – గేటు వాల్వు లీకేజిలను రూపు మాపుట, మరమ్మత్తులు చేయుట, గుంట కుళాయిలు పూడ్చి వేయుట.

5. రక్షిత మంచి నీటి సరఫరా ట్యాంకులను శుభ్రపరచుట, లోపల భాగములో వైట్‌పెయింట్ వేయించుట, ట్యాంకులకు పట్టియున్న పాచిని తొలగించుట మరియు నిచ్చెనలను రిపేరు చేయించుట.

6. గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని రక్షిత మంచి నీటి సరఫరా ట్యాంకుల యందు నాణ్యమైన బ్లీచింగు పౌడరుతో క్లోరినేషన్ చేయించుట. గ్రామ పంచాయతీ నందు వున్న నీటి పరీక్ష కిట్టు ద్వారా నీటి పరీక్షలు నిర్వహించడము, రక్షిత మంచినీటి ట్యాంకునకు నీరు పంపు చేసిన ప్రతి రోజూ క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించుట.

7. మురికి నీటి కాలువలు తీయించడము మరియు కాలువలు చుట్టు ప్రక్కలయున్న మట్టిని ట్రాక్టరు ద్వారా ఊరికి దూరంగా తరలించడము – మురికినటి కాలువల చుట్టు ప్రక్కల మలాథీన్ మందును స్ప్రే చేయించడము – బ్లీచింగ్ పౌడరు చల్లించడము, గ్రామములలో యున్న చిన్న చిన్న నీటి గుంటల యందు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టుట, వైద్యాధికారి సహాయముతో గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామముల యందు ఫాగింగు చేయించడము.

8. నీటి కాలుష్యము మరియు దోమల వలన వచ్చు అంటు వ్యాధులు మరియు నివారణా పాయములు గురించి ప్రజలకు అవగాహన కల్పించుట, డ్రై-డే ని తప్పనిసరిగా పాటించునట్లు ప్రజలకు అవగాహన కల్పించుట.

9. మురికి నీటి గుంటలలో కిరోసిన్, వేస్ట్ ఆయిల్, ఆయిల్ బాల్సును వేయించుట మరియు ఫిషరీస్ డిపార్టుమెంటు వారి సహకారంతో గంభూచియా చేపలను మురికినీటి గుంటల యందు వదలుట.

10. వీధులలో మురికినీటిని ప్రవహింపజేయకుండా జాగ్రత్తలు వహించుట, సోక్‌పిట్స్‌ను నిర్మించుకొనేట్లు చేసి వాటిని గృహస్థులు వుపయోగించునట్లు గృహ యజమానులకు అవగాహన కల్పించుట.

11. కాచిచల్లార్చిన నీటిని త్రాగునట్లు ప్రజలకు నచ్చచెప్పుట, వ్యక్తిగత పరిశుభ్రతను గురించి ప్రజలకు తెలియజేయుట, టాం టాం, మైకు, కరపత్రముల ద్వారా పారిశుధ్యము మరియు పరిసరాల పరిరక్షణ గురించి గ్రామముల యందు విస్తృతముగా ప్రచారము చేయుట.

12. వ్యక్తిగత మరుగుదొడ్లను 100కి 100 శాతము వుపయోగించుకొనేట్లు ఇది వరకే వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించు కొన్న వారికి తప్పనిసరిగా వాడుకొనేట్లు అవగాహన కల్పించుట. వ్యక్తిగత మరుగుదొడ్లు క్రొత్తగా నిర్మించుకొనేట్లు ప్రజలకు నచ్చచెప్పుట.

13. గ్రామ పంచాయతీ పరిధిలోని హోటల్స్, కళ్యాణ మండపములు, కూల్‌డ్రింక్సు షాపులు, బ్రాంది షాపులు, కిరాణా షాపుల దగ్గర విధిగా చెత్తబుట్టలు / డస్ట్‌బిన్స్ పెట్టించి చెత్తా చెదారములు అందులోనే వేయించునట్లు షాపు యజమానులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించుట.

14. గ్రామ, మండల స్థాయి కళాజాతా బృందముల ద్వారా పారిశుధ్యము, వ్యక్తిగత పరిశుభ్రతను గురించి ప్రజలకు సులభముగా అర్థమయ్యే విధముగా వీధి నాటకములు ప్రదర్శన మరియు పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుట.

15. గ్రామ పంచాయతీ నందు పారిశుధ్య ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీలు నిర్వహించడము, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయముతో పారిశుధ్య కార్యక్రమములు నిర్వహించుట.

16. అవసరమైన అన్ని సందర్భములలో గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించునట్లు ఏర్పాట్లు గావించి పరిసరాల పరిశుభ్రతను గురించి చర్చను చేపట్టవలెను. గ్రామ సభకు అత్యధిక శాతము గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ స్థాయిలోని ప్రజాప్రతినిధులను స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులను, డ్వాక్రా, స్వయం సహాయక సంఘ సభ్యులను, గ్రూపు లీడర్లను ఆహ్వానించి పరిసరాలు పరిశుభ్రత, అంటు వ్యాధుల నివారణకు సంబంధించిన అంశములను గురించి విస్తృతముగా చర్చించి, గ్రామసభ నందు వుంచబడిన పారిశుధ్యము అంశములపై తీర్మానములు చేపట్టుట.

**<u>పారిశుధ్య కార్యక్రమములోని అంశములు గ్రామ పంచాయతీ నందు చేపట్టి విజయ వంతము చేయుటకు పంచాయతీ కార్యదర్శి చేపట్టవలసిన అతి ముఖ్యమైన పనులు:-</u>**

1. పంచాయతీ సర్పంచ్ అధ్యక్షతన పారిశుధ్య కమిటిని తప్పనిసరిగా సమావేశమగునట్లు పంచాయతీ కార్యదర్శి చొరవచూపాలి.
2. గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామముల యందు ఏఏ పారిశుధ్య పనులు చేపట్టాలో ముందుగా గుర్తించాలి.

3. ప్రజారోగ్యమును పరిరక్షించి అంటు వ్యాధులను నివారించేందులకు పంచాయతీ కార్యదర్శి గ్రామ స్థాయిలోని వైద్యశాఖ అధికారులతో (ఎ.యన్.యం. మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరు, హెల్త్ వర్కర్సు (మేల్, ఫీమేల్) తో సమన్వయము కుదుర్చుకొని పారిశుధ్య పనులు చేపట్టవలసి వుంటుంది.

4. త్రాగునీటి వనరులను పరిరక్షించి స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించుటలో తీసికొనవలసిన చర్యలలో భాగంగా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరు సహాయ సహకారములు తీసికొనవలెను.

5. గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుధ్య పనులు రోజు వారి కూలీలతో నిర్వహించుచున్నప్పుడు పంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా మస్టరు నిర్వహించవలెను.

6. పారిశుధ్యమునకు సంబంధించిన గ్రామ సభలు నిర్వహించుటకు ముందుగా గ్రామసభ జరుగు స్థలము, తేది, సమయమును ప్రజలకు తెలియపరచవలెను. పంచాయతీ కార్యదర్శి గ్రామసభ ఏర్పాట్లను చేపట్టవలెను.

7. అంటు వ్యాధులు రాకుండా ప్రజలు తీసికొనవలసిన ముందు జాగ్రత్త చర్యలును గురించి గ్రామ పంచాయతీ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశముల యందు వాల్‌బోర్డులు వ్రాయించినట్లయితే వ్యక్తిగత పారిశుధ్యముపైన ప్రజలకు అవగాహన కలిగే వీలుంటుంది.

8. వ్యక్తిగత పరిశుభ్రతను గురించిన ప్రచారకార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి అందరు వార్డు సభ్యులు, ఇతర మండల స్థాయి, గ్రామ పంచాయతీ స్థాయి ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థలు, సాక్షర భారతి వాలెంటీర్ల సహాయము తీసికొనవలెను.

9. గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు చేపట్టుట, శానిటేషన్ ఫండు (యన్.ఆర్.హెచ్.యం. గ్రాంటు) పూర్తిగా ఖర్చు చేసిన పిదప మాత్రమే 13వ ఆర్థిక సంఘము శానిటేషన్ నిధులు మరియు గ్రామ పంచాయతీ సాధారణ నిధులలో 15 శాతము ఖర్చు చేయవలెను. ఈ విషయము పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సర్పంచ్‌కు తప్పనిసరిగా తెలియపరచవలెను.

10. 13వ ఆర్థిక సంఘము నిధులు, గ్రామ పంచాయతీ సాధారణ నిధులు ఖర్చు చేయునప్పుడు పారదర్శకత జవాబుదారీ తనముతో ఖర్చు చేయునట్లు పంచాయతీ సర్పంచుకు పంచాయతీ కార్యదర్శి సంబంధిత నియమ నిబంధనలు తెలియపరచవలెను.

11. శానిటేషన్ ఫండు (యన్.ఆర్.హెచ్.యం. గ్రాంటు) వినియోగములో పంచాయతీ సర్పంచుకు నిబందనలు తెలియపరచి ఎ.యన్.యం.ల కౌంటరు సంతకముతో చెల్లింపులు సక్రమముగా జరిగేట్లు చర్యలు చేపట్టవలెను.

12. పంచాయతీ కార్యదర్శి తన విధి నిర్వహణలో గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యము మెరుగు పరచు అంశమునకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలెను.

13. గ్రామ పంచాయతీ మరియు గ్రామసభ సమావేశముల యందు పంచాయతీ కార్యదర్శి పారిశుధ్య పనుల ఆవశ్యకతను వార్డు సభ్యులకు, ప్రజలకు తెలియపరచవలెను.

14. పారిశుధ్య పనులు చేపట్టుచున్నప్పుడు పనులకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌ను పంచాయతీ కార్యదర్శి తయారు చేసుకొని ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా, డివిజనల్ పౌరసంబంధాల శాఖాధికారికి పారిశుధ్య కార్యక్రమములు గురించి ముందుగా తెలియజేయవలెను.

**గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యము మెరుగు పరచుటకు సర్పంచు బాధ్యతలు:-**

1. గ్రామ పంచాయతీ పారిశుధ్య కమిటీని సమావేశ పరచి సర్పంచు అధ్యక్షత వహించాలి.
2. పారిశుధ్యమునకు సంబంధించిన పనులు చేపట్టుచున్నప్పుడు మరియు గ్రామీణ మంచి నీటి సరఫరా విభాగమునకు సంబంధించిన అన్ని శాఖల జిల్లా స్థాయి, మండల స్థాయి, పంచాయతీ స్థాయిలోని అధికారులతో సమన్వయము కుదుర్చుకోవాలి.
3. గ్రామ పంచాయతీ సర్పంచ్ గ్రామ పంచాయతీ స్థాయిలో అవసరమైన సందర్భములలో పంచాయతీ కార్యదర్శి ద్వారా గ్రామ సభను సమావేశ పరచి అధ్యక్షత వహించి పారిశుధ్యమునకు సంబంధించిన అంశములు అందులో చర్చించవలెను.
4. పారిశుధ్య పనులు జరుగుచున్నప్పుడు పంచాయతీ వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శితో కలసి గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని హ్యాబిటేషన్లలో జరుగుచున్న పనులు పర్యవేక్షించాలి.
5. గ్రామ పంచాయతీ సాధారణ నిధులు, 13వ ఆర్థిక సంఘము నిధులు, యన్.ఆర్.హెచ్.యం. గ్రాంటును ఖర్చు చేయు సందర్భములో ఆయా నిధులకు సంబంధించిన నిబంధనలు తప్పనిసరిగా సర్పంచ్ పాటించవలెను.
6. పారిశుధ్యమునకు సంబంధించి గ్రామ పంచాయతీకి సంక్రమించిన చట్టబద్ధమైన అధికారములు పంచాయతీ కార్యదర్శి వినియోగించునప్పుడు పంచాయతీ కార్యదర్శికి సర్పంచ్ తగిన సహాయ సహకారములు అందించవలెను.
7. గ్రామ పంచాయతీలోని ప్రజలకు వ్యక్తిగత పారిశుధ్యమును గురించి అవగాహన కల్పించు కార్యక్రమములో పంచాయతీ సర్పంచు పాల్గొనవలెను.

**గ్రామ పంచాయతీల యందు పారిశుధ్య పనులు చేపట్టుటకు ప్రస్తుతము లభ్యమగుచున్న నిధులు:-**

1. యన్.ఆర్.హెచ్.యం. (నేషనల్ రూరల్ హెల్త్ మిషన్) ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి సంవత్సరమునకు రూ.10,000/- లు సర్పంచ్, ఎ.యన్.యం. జాయింట్ అకౌంటులోనికి వస్తుంది. ఈ మొత్తము విలేజ్ హెల్త్ అండ్ శానిటేషన్ కమిటీ ద్వారా ఎ.యన్.యం. కౌంటరు సంతకముతో సర్పంచు చెల్లింపులు చేస్తారు.
2. 13వ ఆర్థిక సంఘము నిధుల నుండి ప్రతి గ్రామ పంచాయతీకి శానిటేషన్ కొరకు ప్రత్యేకముగా నిధులు 2010 సంవత్సరము మొదటి క్వార్టరు నుండి కేటాయించబడినయున్నాయి. ఈ నిధులతో నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ పరిధిలో శానిటేషన్ పనులు చేపట్టవలసి యుంటుంది.

3. 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము నందలి సెక్షన్ 77ను అనుసరించి మరియు ప్రభుత్వ ఉత్తర్వు నెం.69 పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (నియమములు) తేది:29-02-2000 ప్రకారము బడ్జెట్ ఆమోదము మేరకు గ్రామ పంచాయతీ సాధారణ నిధుల నుండి పారిశుధ్యము కొరకు 15 శాతము ఖర్చు చేయవచ్చు.

4. సాధారణ నిధుల నుండి ఖర్చు చేయు 15 శాతము మొత్తము ఒకవేళ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యమునకు సరిపోనట్లయితే అసాధారణ ఖర్చు క్రింద జిల్లా కలెక్టరు అనుమతిని పొంది ప్రత్యేకమైన సందర్భములో పారిశుధ్యము కొరకు ఖర్చు చేయవచ్చు.

ప్రస్తుతము గ్రామ పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ వినియోగము అత్యధికముగా పెరిగిన దాని వలన మురికినీరు వీధులలో ప్రవహించుట వలన అత్యధిక ప్రదేశములు అపరిశుభ్రముగా ఉంటూ పచ్చని పల్లెలు కలుషితమై తద్వారా అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఏర్పడియున్నది. అంటు వ్యాధులు రాకుండా నివారించి గ్రామీణ ప్రజలు వ్యాధుల కొరకు అధికమొత్తము వెచ్చించకుండా ఉండాలంటే గ్రామ పంచాయతీ పారిశుధ్య పనులు నిరంతరాయముగా చేపట్టవలసి వుంటుంది. గ్రామ పంచాయతీ పారిశుధ్య పనులు చేపట్టి ప్రజల ప్రాణములు రక్షించుట ఒక ముఖ్యమైన అంశమైతే మరో ముఖ్యమైన అంశము వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రజలు అవగాహన కల్పించుట ప్రధానమైన అంశములు. ఈ రెండు అంశములు పైన పారిశుధ్యము వ్యక్తిగత పరిశుభ్రత పైన గ్రామ పంచాయతీ ప్రత్యేకమైన దృష్టిని సారించినయెడల గ్రామ పంచాయతీలో అంటువ్యాధులను రాకుండా పూర్తిగా అరికట్టవచ్చును. ఈ బృహత్తర కార్యక్రమము సఫలీకృతము అగుటకు గ్రామ పంచాయతీ నందు ప్రజల భాగస్వామ్యము తప్పనిసరి. ప్రజలందరి సహకారముతో ఒక సామాజిక ఉద్యమంగా గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్యక్రమములు చేపట్టినపుడు మాత్రమే మన పల్లెసీమలలోని ప్రజలు ఆరోగ్యవంతముగా ఉండి గ్రామీణాభివృద్ధిలో పూర్తిగా భాగస్వాములు కాగలరు.

డా॥ పి.వి.శేషా రెడ్డి, యం.ఎ., పి.హెచ్., డి.
జిల్లా పంచాయతీ అధికారి (పూ.అ.భా.),
చిత్తూరు.

రె.క.నెం.955/2008బి1(పం)

జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయము,

చిత్తూరు, తేది:09-11-2010.

## స ర్కు ల రు

విషయము:- గ్రామ పంచాయతీలు - చిత్తూరు జిల్లా - ''పరిసరాలు పరిరక్షిద్దాం - ప్రజారోగ్యాన్ని కాపాడుకొందాం'' (09-11-2010 నుండి 23-11-2010 వరకు) - పారిశుధ్య కార్యక్రమము నందు గ్రామ పంచాయతీ పరిధిలో పరిసరాలు అపరిశుభ్రము చేయు వారిపైన చట్టబద్ధమైన చర్యలు గైకొనుటకు జారీచేయవలసిన నోటీసులు నమూనాలు తగు చర్య నిమిత్తము ఇందు వెంట జతపరచి పంపుట గురించి.

నిర్దేశము:- జిల్లా కలెక్టరు, చిత్తూరు వారి రె.క.నెం.955/2008బి1(పం) తేది:29-10-2010 నందు జారీచేయబడిన ఉత్తర్వులు.

-000-

ఇందుమూలముగా చిత్తూరు జిల్లా నందు పనిచేయు అందరు పంచాయతీ కార్యదర్శులు, విస్తరణాధికారులు (పం.రా. మరియు గ్రా.అ.) మరియు డివిజనల్ పంచాయతీ అధికారులకు తెలియజేయడమేమనగా పై నిర్దేశమునను సరించి జిల్లా నందు తేది:09-11-2010 నుండి 23-11-2010 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల నందలి అన్ని గ్రామముల యందు పరిసరాలను పరిరక్షించి ప్రజారోగ్యాన్ని కాపాడుకొనే పారిశుధ్య కార్యక్రమములో భాగంగా పరిసరాలను అపరిశుభ్రము చేస్తూ, అనేక పర్యాయములు పంచాయతీ కార్యదర్శులు వారికి పరిసరాలను అపరిశుభ్రము చేయవలదని నచ్చచెప్పినప్పటికిని ఉద్దేశ్యపూరకంగా గ్రామముల పరిశుభ్రతకు విఘాతము కల్గించుచున్న వారిపైన చట్టబద్ధమైన చర్యలు చేపట్టవలసిన ఆవశ్యకత ప్రస్తుత తరుణములో ఏర్పడియున్నది.

కాబట్టి పంచాయతీ కార్యదర్శులు పై పారిశుధ్య కార్యక్రమములో, 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టమునను సరించి ప్రజారోగ్యము, ప్రజాభద్రతకు ఆటంకము కల్గించు వారిని చట్టపరముగా శిక్షించుటకు ఈ క్రింది పేర్కొన్న ముఖ్యమైన నోటీసులు జారీచేయవలసిన అవసరం వున్నది. అందువల్ల సంబంధిత సెక్షన్లతో ఈ క్రింది నమూనాలు పంచాయతీ కార్యదర్శులు సందర్భానుసారంగా ఉపయోగించి పరిసరాలను పరిరక్షించి ప్రజారోగ్యాన్ని కాపాడి అంటు వ్యాధుల భారిన ప్రజలు పడకుండా చూడవలసిన భాద్యత పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, విస్తరణాధికారులు (పం.రా. మరియు గ్రా.అ.) ల పైన యున్నది. విస్తరణాధికారులు (పం.రా. మరియు గ్రా.అ.) లు లేని మండలముల యందు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఈ బాధ్యతను తీసికొని ఈ నమూనాలు ఆవశ్యకతను పంచాయతీ కార్యదర్శులకు తెలియపరచి ఈ పారిశుధ్య కార్యక్రమమును విజయవంతము చేయవలసినదిగా కోరుచున్నాను.

(ద.త్రి.చూ.)

**పరిసరాలు పరిరక్షించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు పంచాయతీ కార్యదర్శి చట్టబద్ధముగా జారీచేయవలసిన నోటీసు / లేఖల నమూనాలు :-**

1. గ్రామ పంచాయతీ పరిధిలోని రక్షిత మంచినీటి ట్యాంకులు / బోరుఫ్లాట్ ఫారంలు / మంచి నీటి కుళాయిల వద్ద అపరిశుభ్రపరచిన వారికి జారీచేయు నోటీసు.
2. మురికి నీటిని వీధులలోనికి ప్రవహింపజేసిన యజమానికి జారీచేయవలసిన నోటీసు.
3. గ్రామ పంచాయతీ నుండి పైపులు ద్వారా అనధికారికముగా నివాసగృహమునకు / హోటల్ (ఫ్యాక్టరీ) / సంస్థకు నీటి కుళాయిలు తీసికొని అక్రమముగా నీటిని వాడు కొన్న వారికి జారీచేయవలసిన నోటీసు.
4. గ్రామ పంచాయతీకి సంబంధించిన కాలువలు, జలదారులు మొదలగు వాటిపైన అనుమతి లేకుండా భవనములు, ఇతర కట్టడములు నిర్మించిన వారికి జారీచేయు నోటీసు.
5. గ్రామ పంచాయతీ పరిధిలోని పబ్లిక్ రోడ్డు నందు గోడ / కంచె / ఇతర కట్టడములు నిర్మించి రోడ్డుకు ఆటంకము కల్పించిన వారికి జారీచేయవలసిన నోటీసు.
6. పంచాయతీ కార్యదర్శి తన విధులను నిర్వహించుచున్నప్పుడు పోలీసు సహాయము అవసరమైనప్పుడు స్టేషన్ హౌస్ అధికారి వారికి వ్రాయవలసిన లేఖ నమూనా.
7. గ్రామ పంచాయతీకి సంబంధించిన రోడ్డు నందు / స్థలముల యందు ఆక్రమణలు తొలగించుటకు జారీచేయబడిన నోటీసు.

పై నమూనాల యందు వర్తించని అంశములను తొలగించి, సందర్భానుసారముగా పై నమూనాలను ఉపయోగించుకోవలెను.

జిల్లా పంచాయతీ అధికారి (పూ.అ.భా.),
చిత్తూరు.

జిల్లాలోని అందరు పంచాయతీ కార్యదర్శులకు (నోటిఫైడు + నాన్-నోటిఫైడు).
జిల్లాలోని అందరు సర్పంచులకు.
జిల్లాలోని అందరు విస్తరణాధికారులు (పం.రా. మరియు గ్రా.అ.).
జిల్లాలోని అందరు డివిజనల్ పంచాయతీ అధికారులకు.
జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు.

**1. మంచినీటి ట్యాంకులు / బోరుప్లాట్‌పారంలు / కొళాయిల వద్ద అపరిశుభ్రము చేసిన వారిపై జారీచేయు నోటీసు**

రె.క.నెం.            /

గ్రామ పంచాయతీ కార్యాలయము,

------------ గ్రామ పంచాయతీ,

తేది:---------------

**గ్రామ పంచాయతీ పరిధిలోని రక్షిత మంచి నీటి ట్యాంకులు / బోరులు, బోరు ప్లాట్‌ఫారంలు / మంచి నీటి కొళాయిల వద్ద అశుభ్రపరిచినందులకు జారీచేయబడిన నోటీసు**

**( 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము నందలి సెక్షన్ 81, 82, 131 మరియు 271 ను అనుసరించి జారీచేయబడినది)**

విషయము:- ------------- గ్రామ పంచాయతీ పరిధిలో ------------- గ్రామము నందు రక్షిత మంచి నీటి సరఫరా పథకము / బోరు ప్లాట్‌ఫారం / మంచినీటి కొళాయి ప్లాట్‌ఫారం ప్రదేశములందు అశుభ్రపరచి,ప్రజారోగ్యమునకు భంగము కలిగించినందులకు జారీచేయబడిన నోటీసు.

నిర్దేశము:- 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టమునందలి సెక్షన్ 81,82 మరియు సెక్షను 271 ను అనుసరించి.

-000-

ఇందు మూలముగా శ్రీ / శ్రీమతి -------------- తండ్రి / భర్త -------------- గారైన మీకు తెలియజేయడమేమనగా, మీరు ఈ గ్రామ పంచాయతీ పరిధిలో కాపురం ఉంటూ ఈ గ్రామ పంచాయతీకి సంబందించిన రక్షిత మంచి నీటి సరఫరా ట్యాంకు పరిసరప్రాంతముల నందు (★) పశువులు కట్టివేయుట / పేడదిబ్బలువేయుట / నీటిని అశుభ్రము చేయుట / మంచినీటి కొళాయి / బోరు ప్లాట్‌ఫారం వద్ద బట్టలు ఉతుకుట, వంటిపనులు చేయుచూ గ్రామ పంచాయతీ ప్రజల ఆరోగ్యానికి భంగము కల్గించు చున్నారు. ఇదిచట్టరీత్యా నేరము పై పనులు చేపట్టవలదని ఈ గ్రామ పంచాయతీ సిబ్బంది / పంచాయతీ కార్యదర్శి స్వయముగా అనేక పర్యాయములు మిమ్ములను కోరినప్పటికిని యధా ప్రకారము పై కార్యక్రమములు మీరు కొనసాగించు చున్నారు. వెంటనే పై పనులు నిలుపదల చేయని యెడల గ్రామ పంచాయతీ సిబ్బందిచే పై పనులు వెంటనే నిలుపదలచేయించి, చట్టప్రకారము మీపై తగిన చర్యలు చేపట్టుటకు మీ పై సంబందిత కోర్టులో చార్జిషీటు దాఖలు చేయబడును.

పంచాయతీ కార్యదర్శి,

-------------- గ్రామ పంచాయతీ

-------------- మండలం.

శ్రీ/శ్రీమతి--------------------- తండ్రి/భర్త-----------------

ఇంటినెం---------వీధిపేరు-------------- ---------------గ్రామ పంచాయతీ

---------------- మండలం.

★.వర్తించనివాటిని కొట్టివేయండి.

## 3. మురికినీటిని వీధులలోనికి ప్రవహింపజేసిన యజమానికి జారీచేయు నోటీసు

రె.క.నెం. /

గ్రామ పంచాయతీ కార్యాలయము,

------------ గ్రామ పంచాయతీ,

తేది:---------------

### మురికి నీరును గ్రామ పంచాయతీ వీధులలోనికి ప్రవహింపచేసిన యజమానికి జారీచేయబడిన నోటీసు

(1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టమునందలి సెక్షన్ 93, 131 మరియు సెక్షన్ 271 నందలిషెడ్యూలు III మేరకు జారీచేయబడినది)

విషయము:- మురికి నీటిని గ్రామ పంచాయతీ పబ్లిక్ వీధి లోనికి వదలి నందులకు నోటీసు జారీచేయుట - ఇక మీదట రోడ్డుపై మరుకి నీటిని ప్రవహింప చేయరాదని హెచ్చరికను జారీచేయుట తగు చర్యలు తీసికొను నిమిత్తము ప్రత్యేకముగా నోటీసును జారీచేయుట గూర్చి.

నిర్దేశము:- జి.ఒ.యం.యస్.నెం.68 పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (నియమాలు) శాఖ తేది: 29-02-2000.

-000-

శ్రీ / శ్రీమతి ---------------- తండ్రి / భర్త ---------------- గారైన మీరు ఈ గ్రామ పంచాయతీ పరిధిలో ----------------- వీధిలో -------- ఇంటి నెంబరు నందు గల ఇంటిలో కాపురం ఉంటూ ప్రతిరోజు మీ ఇంటిలోని మురికినీరు పబ్లిక్ రోడ్డులోనికి ప్రవహింపచేయుచూ గ్రామ పంచాయతీ నందలి ప్రజలను అనారోగ్యమునకు గురిచేయుచూ ప్రజారోగ్యమునకు భంగము వాటిల్లునట్లు చేయుచున్నారు ఇది చట్టవిరుద్దము. ఈ నోటీసు అందిన 24 గంటలలోపుగా మీ ఇంటిలోని మురికినీరు వీధిలోనికి ప్రవహించకుండా చేయవలెను. అట్లు చేయని యెడల పంచాయతీ కార్యదర్శి తన సిబ్బందితో ఎచ్చట నుండి మురికినీరు వెలుపలికి వచ్చుచున్నదో అచ్చట దానిని మూసివేసి అందులకు అగు ఖర్చు మరియు జరిమానతో సహా మీ నుండి రాబట్టుటయేకాక మీరునేరము చేసినందులకు మీపై తగిన చట్టపరమైన చర్యలు చేపట్టుటకు 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము ప్రకారము కోర్టులో చార్జీషీటు దాఖలు చేయబడును.

పంచాయతీ కార్యదర్శి,

-------------- గ్రామ పంచాయతీ

-------------- మండలం.

శ్రీ/శ్రీమతి -------------------- తండ్రి/భర్త ------------------

ఇంటి నెం -------- వీధి పేరు ----------------------------- గ్రామ పంచాయతీ

---------------- మండలం.

**3. అనుమతి లేకుండా నీటి కుళాయిని తీసికొని నీటిని వాడుకొంటున్న యజమానికి జారీచేయు నోటీసు**

రె.క.నెం. /

గ్రామ పంచాయతీ కార్యాలయము,

------------ గ్రామ పంచాయతీ,

తేది:---------------

**గ్రామ పంచాయతీనుండి అనధికారికముగా నివాసగృహమునకు/హోటల్/ఫ్యాక్టరీ/సంస్థ కు నీటికొళాయిని తీసికొని అక్రమముగా నీటినివాడుకొంటున్నందులకు జారీచేయబడిన నోటీసు.**

**( 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టమునందలిసెక్షన్ 131 సెక్షన్ 269 మరియు సెక్షన్ 270 ప్రకారము జారీచేయబడినది)**

విషయము:- గ్రామ పంచాయతీలు --------------- గ్రామ పంచాయతీలో అనధికారికముగా నీటికొళాయిని నివాసగృహమునకు తీసికొన్నందులకు అనధికార కొళాయి కన్షెనును తొలగించ వలసినదిగా జారీచేయబడిన నోటీసు.

-000-

శ్రీ/శ్రీమతి ---------------- తండ్రి/భర్త ---------------- గారైన మీరు ఈ గ్రామ పంచాయతీ పరిధిలో ---------------- వీధిలో -------- ఇంటి నెంబరులో కాపురం ఉంటూ -------- సర్వే నెం/ఇంటి నెం.-------- నందు ---------------- వీధిలోయున్న మీ ఇంటికి గ్రామ పంచాయతీ నుండి పూర్వ అనుమతి తీసుకోకుండా గ్రామ పంచాయతీ బైలాలను (ఉపవిధులను) ఉల్లఘించి అక్రమముగా గ్రామ పంచాయతీ పైపులైను నుండి త్రాగునీటి కొళాయిని తీసికొనియున్నారు. ఇది చట్ట విరుద్దము. అక్రమముగా మీరు తీసికొన్న కొళాయిని తొలగించవలసినదిగా అనేక పర్యాయములు గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శి మౌఖికముగా మిమ్ములను, మీరు తీసికొన్న అక్రమ కన్షెనును తొలగించవలసినదిగా కోరినప్పటికిని మీరు నేటికిని తొలగించలేదు. కాబట్టి ఈ నోటీసు అందిన 07 రోజులలోపల మీరు తీసికొన్న అనధికార కుళాయి కన్షెనును మీరే స్వయముగా తొలగించవలెను. అట్లు మీరు స్వయముగా నిర్ణీత గడువులోపల తొలగించని యెడల ఈ గ్రామ పంచాయతీచే డిపార్టుమెంటు ద్వారా మీచే వేసుకొన్న అనధికార కన్షెనును తొలగించి అందులకు అగు ఖర్చు మరియు తగిన జరిమానాను మీ నుండి రాబట్టబడును. మరియు 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టమునందలి సెక్షన్ 131, 169, 170 ప్రకారము మీపై చర్యలు చేపట్టబడును.

పంచాయతీ కార్యదర్శి,

-------------- గ్రామ పంచాయతీ

------------------ మండలం.

శ్రీ/శ్రీమతి-------------------

తండ్రి/భర్త------------------

ఇంటినెం--------- వీధిపేరు ----------------

--------------- గ్రామము --------------- మండలం.

## 2. కాలువలు, జలదారులు మొదలగు వాటిపై కట్టడములు నిర్మించిన వారికి జారీచేయు నోటీసు

రె.క.నెం. / 

గ్రామ పంచాయతీ కార్యాలయము,

------------ గ్రామ పంచాయతీ,

తేది:---------------

గ్రామ పంచాయతీకి సంబందించిన కాలువలు, జలదారులు మొదలగు వాటిపైన అనుమతి లేకుండా భవనములు, ఇతర కట్టడములు నిర్మించిన వారిపైన జారీచేయు నోటీసు

(1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము నందలి సెక్షన్ 100 సెక్షన్ 131 ప్రకారము మరియు సెక్షన్ 271 నందలిషెడ్యూలు III మేరకు జారీచేయబడినది)

విషయము:- గ్రామ పంచాయతీలు --------------- గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీకి సంబందించిన కాలువలు, జలదారులపైన అనుమతి లేకుండా, భవనములు, ఇతర కట్టడములు నిర్మించినందులకు జారీచేయబడిన నోటీసు.

-000-

శ్రీ / శ్రీమతి ---------------- తండ్రి/భర్త ---------------- గారైన మీరు ఈ గ్రామ పంచాయతీ పరిధిలో కాపురం ఉంటూ ---------------- వీధిలో గ్రామ పంచాయతీకి సంబందించిన మురికి నీటి కాలువ / జలదారిపైన అనుమతి లేకుండా కట్టడములు నిర్మించియున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శి అవుట్ డోర్ తిరుగుచున్నప్పుడు మీరు నిర్మిస్తున్న కట్టడముల పనిని ఆపి వేసి వెంటనే సదరు కట్టడములు తొలగించవలసినదిగా మిమిమ్ములను స్వయముగా కోరుట జరిగినది. అయినప్పటికిని మీరు పనిని నిలుపదలచేయక మీరు పనిని కొనసాగించుచూ, అక్రమముగా నిర్మించిన కట్టడములు నేటికిని తొలగించలేదు. ఇది చట్టవిరుద్దము, కాబట్టి వెంటనే మీరు పనిని నిలుపుదల చేసి ఇప్పటి వరకు నిర్మించియున్న కట్టడములు ఈ నోటీసు అందిన ఒక్కరోజులోపుల తొలగించవలెను. అట్లు తొలగించని యెడల గ్రామ పంచాయతీచే మీచే నిర్మించబడిన అక్రమకట్టడములు తొలగించి అందుకు అగు ఖర్చులు మీ నుండి రాబట్టుటమేకాక 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము నందలి పై సెక్షన్ల మేరకు మేరకు మీపై తగిన చర్యలు చేపట్టుటకు సంబందిత కోర్టులో చార్జిషీటు దాఖలు చేయబడును.

పంచాయతీ కార్యదర్శి,

-------------- గ్రామ పంచాయతీ

-------------- మండలం.

శ్రీ / శ్రీమతి ---------------------

తండ్రి / భర్త -------------------

ఇంటి నెం -------- వీధిపేరు -------------

------------- గ్రామ పంచాయతీ

------------- మండలం.

★ వర్తించని వాటిని కొట్టి వేయండి

## 4. పబ్లిక్ రోడ్డును ఆటంకపరచిన వారికి జారీచేయు నోటీసు

రె.క.నెం.　　/　　　　　　　　　　　　　　　　　　గ్రామ పంచాయతీ కార్యాలయము,

------------ గ్రామ పంచాయతీ,

తేది:---------------

గ్రామ పంచాయతీ పరిధిలో పబ్లిక్ రోడ్డు నందు గోడ / కంచె / ఇతర కట్టడములు నిర్మించి పబ్లిక్ రోడ్డుకు ఆటంకము కల్పించినందులకు జారీచేయబడిన నోటీసు.

( 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టమునందలి సెక్షన్ 96,131 మరియు సెక్షన్ 271 నందలి షెడ్యూలు III మేరకు జారీచేయబడినది)

విషయము:- గ్రామ పంచాయతీలు ------------ గ్రామ పంచాయతి - గ్రామ పంచాయతి పరిదిలో ------------ వీధిలో పబ్లిక్‌రోడ్డును ఆటంక పరచినందులకు జారీచేయబడిన నోటీసు.

-000-

శ్రీ / శ్రీమతి ----------------- తండ్రి / భర్త ----------------- గారైన మీరు ఈ గ్రామ పంచాయతీ పరిధిలో కాపురంఉంటూ ----------------- వీధిలో గ్రామ పంచాయతీకి సంబందించిన పబ్లిక్ రోడ్డులో గోడ / కంచె/ ఇతర అక్రమకట్టడములు నిర్మించుచున్నారు. ఇది చట్ట విరుద్దము. మీరు వెంటనే పబ్లిక్ రోడ్డులోని కట్టడములు తొలగించవలెను. పబ్లిక్ రోడ్డులోని కట్టడములు తొలగించవలసినదిగా అనేకసార్లు మీకు స్వయముగా తెలియజేసినప్పటికిని మీరు నేటికిని కట్టడములు తొలగించలేదు. కాబట్టి పబ్లిక్ రోడ్డులోని కట్టడములు ఈ నోటీసు అందిన ఒక్క రోజులోపుల తొలగించవలెను. అట్లు తొలగించని యెడల గ్రామ పంచాయతీచే సదరు కట్టడములు తొలగించి అందులకు అగు ఖర్చులు మీ నుండి రాబట్టుటయేకాక తగిన జరిమానాను కూడా విధించబడును మరియు 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము మేరకు కోర్టు ద్వారా తగిన చర్యలు చేపట్టబడును.

పంచాయతీ కార్యదర్శి,

------------- గ్రామ పంచాయతీ

------------- మండలం.

శ్రీ / శ్రీమతి --------------------

తండ్రి/భర్త ------------------

ఇంటి నెం --------- వీధి పేరు -------------

--------------- గ్రామ పంచాయతీ

--------------- మండలం.

★ వర్తించని వాటిని కొట్టివేయండి

## 5. పంచాయతీ సిబ్బందికి రక్షణగా పోలీసు సహాయము కొరకు లేఖ

-: పంచాయతీ రాజ్ శాఖ :-

శ్రీ / శ్రీమతి -------------
పంచాయతీ కార్యదర్శి,
----------- గ్రామ పంచాయతీ.

స్టేషన్ హౌస్ అధికారి,
--------------- పోలీస్ స్టేషన్,
--------------- సర్కిల్,
--------------- మండలము.

రి.క.నెం. / తేది:------------

అయ్యా,

విషయము:- గ్రామ పంచాయతీలు --------------- గ్రామ పంచాయతీ నందు ★అనధికారికముగా నిర్మించిన కట్టడములు / అనధికారిక కొళాయిలు / లే-అవుట్‌లు / పేడ దిబ్బలు అతిక్రమణలు తొలిగించుటకు గ్రామ పంచాయతీ సిబ్బందికి రక్షణగా ఉండుటకు పోలీసు సహాయము కోరుట – గురించి.

నిర్దేశము:- 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టమునందలి సెక్షన్ 139 ప్రకారము.

-000-

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా మా గ్రామ పంచాయతీ పరిధిలో ------------ గ్రామముల యందు నిర్మించియున్న అనధికారిక కట్టడములు (★)లేఅవుట్‌లు / అతిక్రమణలు / పేడదిబ్బలు / రోడ్డుపైన యున్న అక్రమణలు / అనధికారికముగా వేసుకొన్న కొళాయిలు గ్రామ పంచాయతీ సిబ్బందిచే తొలగించవలసియున్నది. పై ఆక్రమణలు తొలగించుటకు పోలీసు రక్షణకావలెను. --------------- తేది --------------- సమయము నందు --------------- ప్రదేశము నందు పై ఆక్రమణలు గ్రామ పంచాయతి సిబ్బందిచే తొలగించబడును. కాబట్టి మీరు గ్రామ పంచాయతీ సిబ్బందికి రక్షణగా ----- మంది పోలీసులను పంపవలెను. పై నిర్దేశము నందలి 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము నందలి సెక్షన్ 139 మేరకు గ్రామ పంచాయతీ సిబ్బందికి పోలీసు సిబ్బంది సహాయ సహాకారములు అందివవలసియున్నది. కాబట్టి మీరు మా అభ్యర్థన మేరకు తప్పక పోలీసు సిబ్బందిని పంపి గ్రామ పంచాయతీ సిబ్బందికి రక్షణ కల్పించవలెనని కోరుచున్నాను.

తమవిశ్వసనీయ,

పంచాయతీ కార్యదర్శి,
------------- గ్రామ పంచాయతీ.

నకలు : సర్కిల్ ఇన్స్‌పెక్టరు ఆఫ్ పోలీసు, --------------- సర్కిల్ వారికి.

నకలు : విస్తరణాధికారి (పం.రా. మరియు గ్రా.అ), --------------- మండలం వారికి

నకలు : సంబందిత డివిజనలు పంచాయతీ అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి.

నకలు : జిల్లా పంచాయతీ అధికారి, చిత్తూరు వారికి తగుచర్యలనిమిత్తము.

★ వర్తించని అంశములుకొట్టివేయండి.

రి.క.నెం.---------- తేది.---------    ------------- గ్రామ పంచాయతీ కార్యాలయము,

--------------- మండలము

**గ్రామ పంచాయతీకి సంబంధించిన రోడ్డునందు/ స్థలములయందు అక్రమణలు తొలగించుటకు జారీచేయబడిన నోటీసు (1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము నందలి సెక్షను 98 మరియు 131 ను అనుసరించి జారీచేయబడినది.)**

శ్రీ/శ్రీమతి.------------------తండ్రి/భర్తగారైన.-----------------మీకుతెలియజేయడమేమనగా మీరు ఈ గ్రామ పంచాయతీ పరిధిలో ---------------- వీధిలో ----------- డోర్ నెంబరులో కాపురం ఉంటూ గ్రామ పంచాయతీ ప్రజలందరికీ ఉపయోగపడు రోడ్డులో మీచే నిర్మించిన మెట్లు/తలుపు ★/గేటు/సన్‌షైడులు ముందుకు పొడుచుకొని వచ్చియున్నవి. పబ్లిక్‌రోడ్డును అక్రమించుచున్నవని తెలిసి కూడా మీరు భవన నిర్మాణము నిబంధనలకు విరుద్ధముగా నిర్మాణపనులు చేపట్టియున్నారు. కాబట్టి ఈ నోటీసు అందిన 7 రోజుల లోపుల మీ చే నిర్మించబడి యున్న అక్రమణలు మీచే తొలగించవలెను. అట్లు తొలగించని యెడల ఈ గ్రామ పంచాయతీచే సదరు అక్రమ కట్టడములు తొలగించి అందులకు అగు ఖర్చులు మరియు అపరాధ రుసుముతో సహా మీ నుండి రాబట్టుటయెకాక 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము నందలి సెక్షను 98,131 మరియు సెక్షను 271 నందలి షెడ్యూలు III మేరకు మీ పై సంబంధిత కోర్టులో ప్రాసిక్యూషన్ వేయబడును.

పంచాయతీ కార్యదర్శి

--------------- గ్రామ పంచాయతి

--------------- మండలము

పేరు శ్రీ/శ్రీమతి.--------------------

తండ్రి/భర్త.-----------------------

ఇంటినెం.----------------

వీధిపేరు.----------------------

గ్రామము.---------------------

------------------ మండలము

★ వర్తించనివాటిని కొట్టివేయండి

# "పారిశుద్ధ్యాన్ని పాటిద్దాం - అంటువ్యాధులను నివారిద్దాం"

మన గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామములు పరిశుభ్రముగా లేకపోవడం వలన మరియు మనం వ్యక్తిగత పరిశుభ్రతను పాటించక పోవడం వలన తద్వారా త్రాగునీరు కాలుష్యము అగుట వలన మరియు దోమల వ్యాప్తి చెందుట వలన అంటువ్యాధులు తరచూ ప్రబలుతున్నాయి. ఈ వ్యాధుల భారిన మనం పడకుండా నివారణ మార్గాలను అన్వేషించవలసిన అవసరం ఏర్పడినది.

**కలుషితమైన నీరు మరియు కలుషితమైన ఆహారం తీసుకోవడం వలన వచ్చు వ్యాధులు :-**

అతిసార, కామెర్లు, టైఫాయిడ్ జ్వరము మొదలగు వ్యాధులు సాధారణముగా వచ్చుచున్నవి.

**I. అతిసార (నీళ్ళ విరోచనాలు) లక్షణాలు :-**

- వాంతులు రావడము, విరోచనముల కావడం వలన
- శరీరంలోని లవణాలు, నీరు శాతం తగ్గడము
- దాహం, నోరు ఎండిపోవడము
- కళ్ళు లోపలికి పోవడము
- బలహీనత చెందడము
- మూత్రపిండములు దెబ్బతినుట, మూత్రము నిలిచిపోవుట

**II. టైఫాయిడ్ లక్షణాలు :-**

- జ్వరము కొద్ది కొద్దిగా ప్రతిరోజు పెరగడం
- తలనొప్పి, గొంతునొప్పి, వాంతులు, విరేచనములు

**III. కామెర్లు లక్షణాలు (వైరల్ హెపటైటిస్) :-**

- జ్వరము రావడము
- ఆకలి లేక పోవడము
- కళ్ళు పసుపు పచ్చగా మారడము
- మూత్రము పసుపు పచ్చగా ఉండడము
- మలం తెల్లగా ఉండడము

**పై వ్యాధులు రాకుండా నివారణగా తీసుకోనవలసిన చర్యలు :-**

- కాచి చల్లార్చి వడగట్టిన నీటిని త్రాగడము
- నిల్వయుంచిన ఆహారాన్ని తినకుండా ఉండుట (ఉదయం చేసిన రాత్రి చేసిన, ఆహారాన్ని ఫ్రిజ్ నందు నిల్వయుంచరాదు.)
- ఆహారముపై ఈగలు ఇతర క్రిమికీటకాలు వాలకుండా మూతలు ఉంచుట.
- రోడ్లపైన అమ్మే చెరుకుపాలు, పండ్లరసాలు త్రాగడం మంచిది కాదు.
- క్లోరినేషన్ చేసిన పరిశుభ్రమైన నీటినే త్రాగుట.
- బహిర్గత ప్రదేశముల యందు మల విసర్జన చేయకూడదు. శాస్త్రీయ పద్ధతిలో నిర్మించిన మరుగుదొడ్లునే ఉపయోగించుకోవాలి.
- మూత్రము మరియు మల విసర్జన తదుపరి చేతులు శుభ్రముగా సబ్బుతో కడుక్కోవాలి.
- వేళ్ళకు ఉన్న గోళ్ళను ఎప్పటికప్పుడు తొలగించుకొనుట.
- పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకొనుట.

**దోమల వ్యాప్తి వలన వచ్చు వ్యాధులు :-**

పరిసరాలు అపరిశుభ్రముగా ఉండి దోమలు వ్యాప్తి చెందుట వలన తరచుగా మలేరియా, డెంగ్యూ జ్వరము, చికూన్ గున్యా, మెదడు వాపు మొ॥ వ్యాధులు వస్తున్నాయి. వీటన్నింటిలో డెంగ్యూ జ్వరము చాలా ప్రాణాంతకమైనది.

**డెంగ్యూ వ్యాధి లక్షణాలు :-**

- హఠాత్తుగా తీవ్రమైన జ్వరము రావడము
- ఎముకలు, కండరాలలో భరించరాని నొప్పిరావడము
- కీళ్ళనొప్పులు, వాపులు ఎక్కువగా రావడము
- రక్తముతో కూడిన మలవిసర్జన రావడము

(త్రిప్పిచూడుము)

- ❖ అయిదు రోజుల నుండి మూడు వారాల దాక నొప్పులు ఉండడము
- ❖ రక్తము గడ్డకట్టినందున రక్తస్రావము కల్గుట
- ❖ బి.పి. తగ్గి రోగి నీరసించి పోవుట.

**మలేరియా లక్షణాలు :-**

- ❖ చలి, వణుకుడుతో కూడిన జ్వరము వస్తుంది
- ❖ రక్తహీనత ఏర్పడడము
- ❖ వ్యాధి మెదడుకు సోకి కోమా లోనికి పోవుట.
- ❖ తలనొప్పి కండరాలు కీళ్ళ నొప్పులు ఉంటాయి.
- ❖ బలహీనత మరియు ఆకలి మందగించడము

**వ్యాధి నిర్ధారణ :-** రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు

దోమల వలన వచ్చు అతిముఖ్యమైన వ్యాధులైన డెంగ్యూ మరియు మలేరియా జ్వరము నివారణ కొరకు గ్రామ ప్రజలు క్రింది తెలియపరచిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనవలెను.

**నివారణ చర్యలు :-**

- ❖ వ్యక్తిగత పరిశుభ్రత – పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా అందరు పాటించాలి.
- ❖ దోమలు కుట్టకుండా దోమలను పరాద్రోలే పరికరాలు వాడుకోవాలి. (మ్యాట్స్, లిక్విడ్, కాయిల్స్) లేదా వేపాకు పొగ సాంబ్రాణి పొగ ఇంటి ఆవరణములో వేసుకోవాలి.
- ❖ సూర్యాస్తమయము తర్వాత ఒక గంటవరకు ఇంటి కిటికీలను తలుపులను మూసి ఉంచుట వలన ఇంటిలోనికి దోమల ప్రవేశాన్ని నివారించవచ్చును.
- ❖ నిల్వయున్న నీటిలో దోమలు త్వరాగా వృద్ధి చెందుతాయి. కావున ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.
- ❖ పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పనికి రాని బక్కెట్లు, కప్పులు ప్లాస్టిక్ పాత్రలు ఇంటి పరిసరాలలో ఉండకుండా వాటిని నాశనం చేయాలి.
- ❖ ఎయిర్ కూలర్లు, ఫ్లవర్‌వాజ్‌ల యందు నీటిని తరచూ మార్చాలి.
- ❖ మన ఇంటిలోని చెత్తా చెదారము, పారవేసిన వస్తువులు వ్యర్థ పదార్థములు మురికినీటి కాలువలలో వేయరాదు. మురికినీరు ప్రవాహమును ఆపరాదు.
- ❖ ఇంటి చుట్టు ప్రక్కల పేడ దిబ్బలు వేయకుండా చేయాలి.
- ❖ ప్రతి ఒక్కరు వారి ఇంటి దగ్గర నీరు నిల్వయున్న ప్రాంతములలో కిరసనాయిల్, వేస్ట్ ఆయిల్ చల్లుకోవలెను.
- ❖ ప్రతి యజమాని డ్రై-డే ని పాటించాలి. (5 రోజులకు ఒకసారి పూర్తిగా నీటి తొట్టెలను ఖాళీచేసి ఆరబెట్టి వాటర్ డ్రై-డేని పాటించాలి.)
- ❖ వ్యాధి సోకిన వారిని వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి చేర్పించాలి. అంతేకాని స్వంత చికిత్స చేయకూడదు.

ఆరోగ్యమే మహాభాగ్యము మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. మరియు పరిసరాలు పరిశుభ్రముగా ఉంచి వ్యక్తిగత పారిశుద్ధ్యము పాటించుట పౌరులుగా మీ భాధ్యత. పై సూచనలు మీరు పాటించుటయే కాక మీతోటి పౌరులను కూడా పాటించేట్లు చేయవలసినదిగా కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

**డా॥ పి.వి. శేషారెడ్డి,**
**జిల్లా పంచాయతీ అధికారి (పూ.అ.భా.),**
**చిత్తూరు.**

**వి. శేషాద్రి** ఐ.ఎ.ఎస్.,
**జిల్లా కలెక్టరు**
**చిత్తూరు.**

ముద్రణ : ది చిత్తూరు జిల్లా కో-ఆపరేటివ్ ప్రింటింగ్ ప్రెస్ లిమిటెడ్., చిత్తూరు. ఫోన్ : 22632